

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 33 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 03, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# అంధకారంలో.. విద్యాజ్యోతి రగిలించిన విప్లవ దీపం !





- క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే
- భారత మహిళా విద్యా విప్లవానికి మూలస్తంభం
- సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సావిత్రి...
- జ్యోతిరావు వివాహంతో జీవితం మారిన కథ!
- జ్యోతిరావు పూలే చదివించిన సావిత్రి...
- ఉపాధ్యాయ శిక్షణతో మహిళా విద్యకు బాటలు వేశారు!
- 1848లో పూణెలో భారతదేశ మొదటి బాలికల పాఠశాల...
- సావిత్రిబాయి.. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు!
- రాళ్లు, పేడ రువ్వినా వెనక్కి తగ్గని సావిత్రి...
- "చదువే మీ ఆయుధం" అని విద్యార్థినులను ప్రోత్సహించారు!
- బాలికలు, దళితులకు పాఠశాలలు...
- వితంతు పునర్వివాహాలు, దురాచారాలకు వ్యతిరేకం!
- వితంతురాళ్ల పిల్లలను కాపాడిన గృహం...
- దత్తత తీసుకున్న యశవంత్ డాక్టర్ అయ్యాడు!
- సమానత్వం కోసం స్థాపించిన సమాజ్...
- సామాజిక అన్యాయాలపై గర్జించిన కవితలు!
- రోగుల సేవ చేస్తూ ప్లేగు బారిన పడి మరణం...
- భర్త అంత్యక్రియలు నిర్వహించిన చరిత్రాత్మక సంఘటన!
- "చదువు లేకుండా మనిషి జంతువుతో సమానం" అన్న మాటలు శాశ్వత ప్రేరణ!
- డాక్టర్ బరిగెల శివ గారి పిలుపు...
- సావిత్రిబాయి ఆశయాలు నెరవేర్చేందుకు మనమంతా కృషి చేద్దాం!

"క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే భారత మహిళా విద్యా విప్లవానికి నిజమైన మూలస్తంభం" అని డాక్టర్ బరిగెల శివ గారు కొనియాడారు. ఈ రోజు, జనవరి 3, 2026 - ఆమె 195వ జయంతి. ఆడపిల్లల చదువు నిషేధంగా ఉన్న ఆ క్రూర కాలంలో రాళ్లు, పేడ, అవమానాలు సహించి భారతదేశ తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన ఆ మహిళ గురించి ప్రేరణాత్మక కథను చెప్పడం ఎంతో సంతోషకరమన్నారు డాక్టర్ బరిగెల శివ. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సావిత్రి, జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకుని, మొత్తం 18 పాఠశాలలు స్థాపించి, వితంతు హక్కులు, బాలహత్య నిరోధం, సమానత్వం కోసం పోరాడిన ఆమె జీవితం - ఈ రోజు మనందరికీ దిక్సూచి! "చదువు లేకుండా మనిషి జంతువుతో సమానం" అన్న ఆమె మాటలు శాశ్వత ప్రేరణగా నిలుస్తాయి. ఆమె ఆశయాలు నెరవేర్చేందుకు మనమంతా కృషి చేద్దామని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు.

- హైదరాబాద్, జై భీమ్ డెస్క్

2





## మార్చి 31లోగా టెండర్లు..

### మూసీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి

2

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

2

## గండిగూడలో.. రూ.1200 కోట్ల భూమికి కంచె..

- కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం
- గండిగూడలో 12.17 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా రక్షణ
- రూ.1200 కోట్ల విలువైన ఈ భూమిని కబ్జాల నుంచి కాపాడేందుకు చర్యలు
- స్థానికుల ఫిర్యాదులతో రంగంలోకి దిగి ఫెన్సింగ్ ఏర్పాటు
- స్థలంలోని ఆలయం, మసీదులను యథాతథంగా ఉంచుతామని వెల్లడి

వివరాలు 2లో





## లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్సై

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కొల్లూరు ఎస్సై
- రమేశ్‌కేసులో పేరు తొలగించేందుకు రూ. 30,000 డిమాండ్
- రెండో విడతగా రూ. 20,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్
- కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోనే వల పన్ని పట్టుకున్న అధికారులు
- నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడి

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మార్చి 31లోగా టెండర్లు.. మూసీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం

**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

మార్చి 31లోగా అన్ని అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పిలిచి మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అభివృద్ధి పనులు ప్రారంభించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి మూసీ నది పునరుజ్జీవం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో మూసీ పునరుజ్జీవం అంశంపై ప్రశ్నోత్తరాల సందర్భంగా ముఖ్యమంత్రి కలుగజేసుకొని, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్‌కు సంబంధించిన విస్తృత లక్ష్యాలు, ఉద్దేశాలను సభ సభ్యులకు వివరించారు. అభివృద్ధి చెందిన దేశాలు, నగరాలను అధ్యయనం చేసిన అనంతరం, మూసీలో శుద్ధమైన నీరు నిరంతరం ప్రవహించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే మానవ నాగరికత వికసించిందని పేర్కొన్న ముఖ్యమంత్రి, హైదరాబాద్‌కు సంబంధించి నిజాం హయాంలోనే మూసీ తీరం వెంబడి గొప్ప అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. 1908 వరదల అనంతరం శాశ్వత పరిష్కారంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులు నిర్మించిన చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. మూసీ నది కాలుష్యం కారణంగా పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతోందని పేర్కొన్న సీఎం, పరిశ్రమల మలినాలు, ఘన వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం కన్సల్టెన్సీలను నియమించి డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. బాపూ ఘాట్ వద్ద మూసా%--%ఈసా నదుల సంగమంలో ఉన్న గాంధీ సరోవర్‌ను 'వీ' ఆకారంలో అభివృద్ధి చేయనున్నట్లు, అక్కడ ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెలకొల్పే ప్రణాళిక ఉందని సీఎం తెలిపారు. మూసీ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా గోదావరి జలాలను తరలించనున్నట్లు చెప్పారు. మొత్తం 20 టీఎంసీలలో 15 టీఎంసీలను తాగునీటి అవసరాలకు, 5 టీఎంసీలను మూసీలో శుద్ధమైన నీరు నిరంతరం ప్రవహించేందుకు వినియోగిస్తామని వివరించారు. ఈ మహత్తర ప్రాజెక్టుకు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడిబి) రూ.4,000 కోట్ల రుణం ఇవ్వడానికి అంగీకరించిందని, అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. అదనంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కూడా ప్రణాళికలో ఉందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మెరుగైన నివాసాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఓల్డ్ సిటీ సహా హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. మంచిరేవుల సమీపంలోని పురాతన శివాలయ అభివృద్ధితో పాటు, మూసీ తీరం వెంబడి గురుద్వారా, మసీదు, చర్చి నిర్మాణాల ద్వారా మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. డీపీఆర్ సిద్ధమైన తర్వాత దాన్ని శాసనసభ ముందు ఉంచి, ప్రజాప్రతినిధులు, నిపుణుల సూచనలు తీసుకున్న అనంతరం ముందుకు వెళతామని తెలిపారు. హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూలంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఐటీఐల రా మెటీరియల్ కొనుగోలుకు సీల్డ్ కొటేషన్ల ఆహ్వానం

**ములుగు, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలకు అవసరమైన వివిధ ట్రేడ్ కోర్సుల రా మెటీరియల్ కొనుగోలుకు అర్హత కలిగిన సరఫరాదారుల నుంచి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఉపాధి, శిక్షణ శాఖ అధికారులు తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ ఏటూరునాగారం మరియు ప్రభుత్వ ఐటీఐ వాజేడు సంస్థలకు అవసరమైన రా మెటీరియల్ కొనుగోలు కోసం ఈ కొటేషన్లు కోరుతున్నట్లు వెల్లడించారు. సీల్డ్ కొటేషన్లను జనవరి 3 నుంచి 7 వరకు ములుగు జిల్లా ఉపాధి మరియు శిక్షణ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొటేషన్ బాక్సులో మాత్రమే సమర్పించాలని సూచించారు. ఈ కొటేషన్లను జనవరి 9న ములుగు జిల్లా కొనుగోలు కమిటీ సభ్యుల సమక్షంలో తెరవనున్నట్లు తెలిపారు. ఈ కొనుగోలుకు సంబంధించి విడుదలైన బడ్జెట్ వివరాలు ఇలా ఉన్నాయి.ప్రభుత్వ ఐటీఐ, ఏటూరునాగారం కోసం రూ.6,04,800, ప్రభుత్వ ఐటీఐ, వాజేడు కోసం రూ.3,12,000 బడ్జెట్ కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు. కావలసిన రా మెటీరియల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు https://mulugu.telangana.gov.in/ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ట్రేడ్ కోర్సుల వారీగా రా మెటీరియల్ జాబితాను సంబంధిత ఐటీఐ ప్రిన్సిపాల్‌ల వద్ద పొందవచ్చని సూచించారు. జీఎస్టీ నమోదు కలిగిన సంస్థలు మాత్రమే కొటేషన్ సమర్పించాలని, కొటేషన్‌లో ధరలు, పన్నులు, డెలివరీ వివరాలు, సరఫరా సమయం, చెల్లుబాటు గడువు స్పష్టంగా పేర్కొనాలని అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం తక్కువ ధర (ఎల్1) పేర్కొన్న సంస్థను సరఫరా ఆర్డర్ల కోసం పరిగణిస్తామని వెల్లడించారు. ఈ కొటేషన్లను ఆమోదించాలా లేదా తిరస్కరించాలా అన్న పూర్తి అధికారం ములుగు జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ / అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారికే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కొనుగోలుకు సంబంధించిన న్యాయ లావాదేవీలు ములుగు జిల్లా పరిధిలోనే ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు పని దినాల్లో ఉపాధి కల్పన, శిక్షణ శాఖ, ములుగు జిల్లా కార్యాలయాన్ని లేదా ప్రిన్సిపాళ్లను 9849621034, 9440441005 నంబర్లలో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

# ఇవిఎంలపై దుమారం వేళ కర్నాకలో ఊహించని షాక్

బెంగళూరు,జనవరి2(జై భీమ్ న్యూస్): ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవంఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది.

# అంధకారంలో విద్యా జ్యోతి రగిలించిన విప్లవ దీపం

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే అని.. భారత మహిళా విద్యా విప్లవానికి మూలస్తంభం అని డాక్టర్ బరిగెల శివ అన్నారు.. ఈ రోజు, జనవరి 3, 2026 – సావిత్రిబాయి పూలే జయంతి. భారతదేశంలో మహిళల విద్యకు తొలి దీపం వెలిగించిన ఈ మహిళ గురించి ఒక ప్రేరణాత్మక కథను చెప్పడం ఎంతో సంతోషకరమన్నారు.. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు సావిత్రిబాయి. ఆ కాలంలో ఆడపిల్లలకు చదువు అనేది దూర స్వప్నం. కేవలం 9 ఏళ్ల వయసులోనే జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. కానీ ఆ వివాహం సావిత్రి జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు.. జ్యోతిరావు పూలే – సమాజ సంస్కర్త, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు. ఆయన తన భార్య సావిత్రిని చదివించారు. ఇంట్లోనే మొదటి అక్షరాలు నేర్పారు. తర్వాత అమెరికన్ మిషనరీల పాఠశాలల్లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్నారు. ఆమె చదువుకునే కోరిక, ధైర్యం చూసి జ్యోతిరావు ప్రోత్సహించినట్టు చెప్పారు. 1848లో – భారతదేశంలో మహిళలకు చదువు నిషేధంగా ఉన్న ఆ కాలంలో – పూలే దంపతులు పూణెలోని భిడే వాడాలో భారతదేశ తొలి బాలికల పాఠశాలను



ప్రారంభించారు. సావిత్రిబాయి ఆ పాఠశాలకు తొలి ఉపాధ్యాయిని! ఆమె భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆధిపత్య కులాల వారు రాళ్లు, మట్టి, పేడ రువ్వేవారు. అవమానాలు, బెదిరింపులు సహించి, అదనపు చీర కట్టుకుని వెళ్లేవారు సావిత్రి. కానీ ఆమె వెనక్కి తగ్గలేదు. "చదువే మీ ఆయుధం, దానితో అన్యాయాలను ఎదిరించండి" అని ఆడపిల్లలను ప్రోత్సహించారు. కేవలం ఒక పాఠశాలతో ఆగలేదు. పూలే దంపతులు మొత్తం 18 పాఠశాలలు స్థాపించారు – బాలికలకు, దళితులకు, వెనుకబడిన వర్గాలకు. 1852లో మహిళా సేవా మండల్ స్థాపించి మహిళల హక్కుల కోసం పోరాడారు. వితంతు పునర్వివాహాలు ప్రోత్సహించారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడ్డారు. 1853లో వితంతురాళ్లు, బ్రాహ్మణ వితంతురాలు పిల్లలను చంపకుండా ఉండేందుకు బాలహత్య ప్రతిబంధక గృహం స్థాపించారు. అక్కడే ఒక బ్రాహ్మణ వితంతురాలి బిడ్డను దత్తత తీసుకుని యశవంత్‌గా పెంచారు – ఆ తర్వాత అతను డాక్టర్ అయ్యాడు. 1873లో జ్యోతిరావుతో కలిసి సత్యశోధక్ సమాజ్ స్థాపించారు – కుల, లింగ భేదాలు లేకుండా సమానత్వం కోసం. సావిత్రిబాయి కవయిత్రి కూడా. "కావ్య పూలే" (1854), "బావన్ కాశీ సుబోధ రత్నాకర్" వంటి కవితా సంకలనాలు రచించారు. ఆమె కవితలు సామాజిక అసమానతలపై గర్జించాయి. 1897లో పూణెలో ప్లేగు మహమ్మారి సమయంలో రోగులకు సేవ చేస్తూ ఆమె కూడా ప్లేగు బారిన పడి మార్చి 10న మరణించారు. భర్త చితికి ఆమెనే నిప్పు పెట్టారు – భారత చరిత్రలో భార్య భర్తకు అంత్యక్రియలు నిర్వహించిన తొలి సంఘటన. సావిత్రిబాయి పూలే – మహిళా విద్యకు, సమానత్వానికి ప్రతీక. పూణె విశ్వవిద్యాలయం ఆమె పేరిట "సావిత్రిబాయి పూలే పూణే యూనివర్శిటీ"గా మారింది. ఆమె జీవితం మనందరికీ ప్రేరణ. చదువు లేకుండా మనిషి జంతువుతో సమానం – సావిత్రిబాయి మాటలు ఈ రోజు కూడా మనల్ని ఆలోచింపజేస్తాయి. ఆమె ఆశయాలు నెరవేర్చేందుకు మనమంతా కృషి చేద్దామని ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ గుర్తు చేశారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

**దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్**
**మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం**

**తిరువనంతపురం,జనవరి2(జై భీమ్ న్యూస్):**

శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకువ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

**అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా**
**ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు**

మాస్కో,జనవరి2: యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# గండిగూడలో రూ.1200 కోట్ల భూమికి కంచె..

**కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం**
**గండిగూడలో 12.17 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా రక్షణ**
**రూ.1200 కోట్ల విలువైన ఈ భూమిని కబ్జాల నుంచి కాపాడేందుకు చర్యలు**
**స్థానికుల ఫిర్యాదులతో రంగంలోకి దిగి ఫెన్సింగ్ ఏర్పాటు**
**స్థలంలోని ఆలయం, మసీదులను యథాతథంగా ఉంచుతామని వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ శివార్లలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు అధికారులు రంగంలోకి దిగారు. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, గండిగూడ గ్రామంలోని 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తన అధీనంలోకి తీసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ధర సుమారు రూ.1200 కోట్లు ఉంటుందని అంచనా. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అక్రమ కబ్జాలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత, వెంటనే ఆ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని, హైడ్రా పరిరక్షణలో ఉందని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. మిగిలిన ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాపాడటమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. గండిగూడలోని సర్వే నంబర్ 43లో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఒక ఎకరాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, మరో తొమ్మిది ఎకరాలను చెత్త నిర్వహణ, ప్రాసెసింగ్ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఎవీజ%)కి గతంలో కేటాయించారు. మిగిలిన 12 ఎకరాలకు పైగా భూమి క్రమంగా కబ్జాకు గురవుతుండటంతో స్థానికులు హైడ్రా పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. భూమి ప్రభుత్వానిదేనని ధ్రువీకరించుకున్న తర్వాత హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాలతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో, ఆ స్థలంలో అప్పటికే ఒక ఆలయం, ఒక మసీదు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాలను ఏమాత్రం తాకబోమని, వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి మిగతా ఖాళీ స్థలాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ రీజియన్‌లోని ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు హైడ్రా వర్గాలు తెలిపాయి.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్సై

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కొల్లూరు ఎస్సై**
**రమేశ్‌కేసులో పేరు తొలగించేందుకు రూ. 30,000 డిమాండ్**
**రెండో విడతగా రూ. 20,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్**
**కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోనే వల పన్ని పట్టుకున్న అధికారులు**
**నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం. రమేశ్, ఓ కేసు నుంచి పేరు తొలగించేందుకు లంచం డిమాండ్ చేసి, శుక్రవారం అరెస్టయ్యాడు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు నుంచి తన పేరును తొలగించాలని ఓ వ్యక్తి ఎస్సై రమేశ్‌ను ఆశ్రయించాడు. ఇందుకుగానూ ఎస్సై రూ. 30,000 లంచం డిమాండ్ చేశాడు. ఒప్పందంలో భాగంగా, 2025 డిసెంబర్ 17న బాధితుడి నుంచి తొలి విడతగా రూ. 5,000 తీసుకున్నాడు. మిగిలిన దానిలో రూ. 20,000 ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు, పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. శుక్రవారం కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోని తన ఛాంబర్‌లోనే బాధితుడి నుంచి ఎస్సై రమేశ్ రూ. 20,000 లంచం తీసుకుంటుండగా, అధికారులు వల పన్ని పట్టుకున్నారు. లంచం సొమ్మును అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన ఎస్సై రమేశ్‌ను హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఏసీబీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు గానీ, వాట్సాప్ (9440446106) ద్వారా గానీ సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

# విశ్వవిద్యాలయంలో ఉత్తమ పరిశోధనకు నగదు పురస్కారాలు

జనవరి 26న ప్రదానం

**హన్మకొండ, 1 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

విశ్వవిద్యాలయంలో పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించే దిశగా ఉత్తమ పరిశోధన పత్రం, ఉత్తమ ప్రాజెక్ట్, ఉత్తమ ప్రచురణలకు నగదు పారితోషికాలు అందజేయనున్నట్లు వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వెల్లడించారు. ఈ మేరకు విశ్వ విద్యాలయంలోని వివిధ డీన్లు, ప్రిన్సిపాళ్లకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఫాకల్టీ సభ్యులు, పరిశోధక విద్యార్థులు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. అవార్డుల ఎంపిక కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయగా, ఆ కమిటీ నిర్వహించే మూల్యాంకన ప్రక్రియ ద్వారానే ఎంపిక జరుగుతుందని, కమిటీ నిర?యమే తుది నిర?యమని స్పష్టం చేశారు. మూల్యాంకనంలో పరిశోధనా జర్నల్స్ యొక్క ఇంపాక్ట్ ఫ్యాక్టర్, పరిశోధన యొక్క ఒరిజినాలిటీ, నాణ్యత, సంబంధిత అధ్యయన రంగానికి ఉన్న ప్రాధాన్యతతో పాటు విశ్వవిద్యాలయ పరిశోధనా ప్రొఫైల్‌కు చేసిన దోహదం వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఉత్తమ పరిశోధన పత్రం / ఉత్తమ ప్రాజెక్ట్ / ఉత్తమ ప్రచురణకు మొదటి బహుమతి రూ.15,000, రెండవ బహుమతి రూ.10,000, మూడవ బహుమతి రూ.5,000తో పాటు ప్రశంసా పత్రాన్ని జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల ఫాకల్టీ సభ్యులు మరియు పరిశోధక విద్యార్థులు తమ ప్రచురణ లేదా పరిశోధనా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అవార్డు పత్రం, ఇంపాక్ట్ ఫ్యాక్టర్‌కు సంబంధించిన ఆధారాలతో కూడిన దరఖాస్తులను సుపర్వైజర్, విభాగాధిపతి, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, డీన్‌ల ద్వారా (నిర్దేశిత అధికార మార్గంలో) జనవరి 10లోపు అకాడమిక్ బ్రాంచ్‌లోని సహాయ రిజిస్ట్రార్ వద్ద సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

కాజీపేటలో డ్రంకెన్ డ్రైవ్ నిందితులకు అవగాహన కార్యక్రమం



**కాజీపేట, 2 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందరరేగా ఈ రోజు కాజీపేటలో కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న నేత ృత్వంలో చేపట్టారు. ఈ సందరరేగా సీఐ పిట్టల వెంకన్న మాట్లాడుతూ, గతంలో అనగా 31 డిసెంబర్ 2025 రోజున డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులందరికీ ప్రత్యేకంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కేవలం వాహనదారుడికే కాకుండా, రహదారిపై ప్రయాణిస్తున్న నిరపరాధ ప్రజల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, కుటుంబాలను శోకసంద్రంలోకి నెట్టే ప్రమాదం ఉందని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా వాహనం నడపడం వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినట్లయితే ఎలాంటి సానుభూతి లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్‌ఐలు శ్రవణ్ కుమార్, కనకచంద్రం లతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొని, డ్రంకెన్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, వాటి ప్రభావాలు, చట్టపరమైన శిక్షలపై వివరించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రజలు పోలీసులతో సహకరించాలని, సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రంకెన్ డ్రైవ్‌పై అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని కాజీపేట ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో 'విమెన్ టీచర్స్ డే.. 2026' సంబరాలు

**హన్మకొండ, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో "విమెన్ టీచర్స్ డే - 2026" సంబరాలను జనవరి 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి హాజరుకానుండగా, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ సత్య శారద, ఐఏఎస్ పాల్గొననున్నారు. గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ పాల్గొంటారు. అలాగే పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. సుకుమారి, డాక్టర్ బి. రమ, కే. అనితా రెడ్డి, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా అధ్యాపకుల సేవలను గుర్తించి అభినందించనున్నారు. మహిళా ఉపాధ్యాయుల విద్యారంగ సేవలు, సమాజాభివ ృద్ధిలో వారి పాత్రను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా విశ్వవిద్యాలయానికి చెందిన బోధనా, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బి. దీపా జ్యోతి కోరారు.

## సావిత్రిబాయి ఫులే 195వ జయంతి సందరరేగా విశ్వవిద్యాలయంలో నివాళుల కార్యక్రమం

**హన్మకొండ, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఉపాధ్యాయని, సామాజిక సంస్కర్త, కవయిత్రి సావిత్రిబాయి ఫులే 195వ జయంతిని పురస్కరించుకొని జనవరి 3వ తేదీ (శనివారం) ఉదయం 10.00 గంటలకు విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫులే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్క్యులర్‌లో తెలిపారు. ఈ సందరరేగా మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి ఫులే చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగంలో ఆమె చూపిన మార్గం నేటి తరాలకు ఆదర్శమని, ఆమె ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సర్క్యులర్‌లో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయానికి చెందిన బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కోరారు.

# విజయవాడలో 36వ పుస్తక మహోత్సవం

ప్రారంబించిన సుప్రీం జడ్జి శ్రీనరసింహ

**విజయవాడ,జనవరి2 (జై భీమ్ న్యూస్):**

విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన 36వ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఈ కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ నేత నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ కె.రామచంద్రమూర్తి, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మాతృభాష పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని, పిల్లలను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ అన్నారు. 'ఇలాంటి పుస్తక మహోత్సవాలను పిల్లలకు చూపించాలి. నేను కూడా చాలా మంది లాగా కాన్వెంట్ స్కూల్లో చదివాను. అప్పట్లో తెలుగులో రాస్తే నన్ను కొట్టేవారు. ఇంగ్లీష్‌లోనే లేఖ రాయమని చెప్పేవారు. అలాగే మా నాన్నకు లేఖ రేశాను.. ఆయన మాత్రం తెలుగులోనే రాయాలని చెప్పేవారు. ఆ తర్వాత తెలుగు భాష నేర్చుకుని రామాయణం, భాగవతం చదివాను. నాకు చిన్ననాటి నుంచి పుస్తకాలంటే అనుబంధం ఉండేది. పుస్తకాలు ప్రాణం పోసుకున్న జీవులు అని బావించేవాడిని. పుస్తకాలు మనల్ని ఎన్నుకుని నన్ను చదవరా! అని పిలుస్తాయి. పుస్తకాలు మనందరి మధ్యలో పెరుగుతాయి.. కొన్ని నవ్విస్తాయి, కొన్ని సీరియస్‌గా ఉంటాయి. జడ్జిమెంట్ డిసైడ్ చేసే సమయంలో రాజ్యాంగంలో ఉన్న అక్షరాలు చూస్తే ఒళ్లు పులకిస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, బంధుత్వం అని ఉంటాయి.. తెలుగు భాషతో మనకు బాంధ్యవ్యం ఏర్పడుతుంది. ఒక్కో పుస్తకం నుంచి ఒక్కో ఐడియా మన మదిలో మెదులుతుంది. విజయవాడలో 36 ఏళ్లుగా క్రమం తప్పకుండా పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తున్నారంటే చాలా గొప్ప విషయం అని జస్టిస్ నరసింహ అన్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లను ఈ ఏడాది పెట్టారు. ఈ నెల 12వ తేదీ వరకూ బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుంది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకే ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# దళితుడి ఇంటి స్థలం నిర్మాణానికి దళితుడే అడ్డుకునే ప్రయత్నం



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

రోజువారీ వేతన జీవులకు మరియు పేదలకు ఇచ్చిన భూమిని లేదా స్థలాన్ని ప్రభుత్వం తిరిగి పొందలేమని, అది పేదల ఆస్తి అని జైభీమ్ కరా?టక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వైట్‌ఫీల్డ్ ఎం. అన్నయ్య అన్నారు. మహాదేవపుర నియోజకవర్గంలోని కె.ఆర్.పుర హొబ్లిలోని సర్వే. నెం. 11, హగ్దూర్ గ్రామంలో 30- 40 భూమి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వం మరియు మురుగేష్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ఆయన మాట్లాడారు. 94 సి కింద, ప్రభుత్వం 2004-05లో కే ఆర్ పుర తాలూకా తహశీల్దార్ ద్వారా సి. రమేష్ తండ్రి చిక్కవీరప్ప అనే పేద దళితుడికి భూమిని మంజూరు చేసింది. అతను 2018లో టైటిల్ డీడ్ కూడా పొందాడు. బిబిఎంపి ఖాతా మరియు ఇల్లు నిర్మాణానికి సంబంధించిన అన్ని పత్రాలు కూడా అతని వద్ద ఉన్నాయి. వైట్‌ఫీల్డ్ మురుగేష్ అనే దళిత కార్యకర్త దళితుడి ఇంటి నిర్మాణానికి అడ్డుపడి వేధింపులకు పాల్పడ్డాడు. అతని బెదిరింపులకు తాను భయపడబోనని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. మురుగేష్ తల్లి గ్రామ పంచాయతీ సభ్యురాలు అయినప్పుడు ప్రభుత్వం నుండి రెండు ఉచిత ప్లాట్లు పొందారు. ఆమెకు ఇచ్చిన ప్లాట్ రద్దు చేసిన తర్వాత ఆపై రమేష్ ప్లాట్ కూడా రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ సందరరేగా కరా?టక రక్షణ వెదికే యువ గర్జనే రాష్ట్ర అధ్యక్షుడు వైట్‌ఫీల్డ్ ప్రవేన్, ఎస్‌ఎస్‌ఎస్ రాష్ట్ర సంస్థ కార్యదర్శి వైఎస్‌కె సంతోష్, గోవింద్‌పుర వెంకటేష్, అశోక్, వైట్‌ఫీల్డ్ జాభి, వైట్‌ఫీల్డ్ రోజర్, గాబ్రియేల్ ప్రకాష్ మరియు ఇతరులు నిరసనలో పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరోయిన్ డింపుల్ హయాతి, చిత్ర బృందం భక్తులకు విజ్ఞప్తి





**వరంగల్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో చిత్ర హీరోయిన్ డింపుల్ హయాతి తమ చిత్ర బ ృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందరరేగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్త మహాశయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దర్శనానంతరం డింపుల్ హయాతి మాట్లాడుతూఅమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే భక్తులు దేవాలయానికి వచ్చే సమయంలో ఆలయ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ఓరుగంటి పూర?చందర్ తదితరులు పాల్గొని, చిత్ర బ ృందానికి ఆలయ సంప్రదాయాల ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా దేవాలయ ప్రాంగణం భక్తుల సందడి, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

## బండారం బయటపడుతుందన్న భయం

అందుకే బాయకాట్ చేసిన బిఆర్ఎస్: జూపల్లి

**హైదరాబాద్,జనవరి2 (జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ అసెంబ్లీ సెషన్‌ను బాయ్ కాట్ చేయడంపై మంత్రి జూపల్లి కృష్ణారావు ÷ర్ అయ్యారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పలాయన వాదం పాటిస్తోందని.. అసెంబ్లీ సెషన్‌ను బాయ్‌కాట్ చేయడం పలాయన వాదమేనని అన్నారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ జరిగితే తమ బండారం బయటపడుతుందనే సెషన్ బాయ్‌కాట్ డ్రామా పేరుతో పారిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎసీంలు చాలని సంతకం చేసి కేసీఆర్ తెలంగాణకు మరణ శాసనం రాశారని విమర్శించారు. కృష్ణా జలాలపై పోరాటం చేస్తామన్న కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే ఎక్కడున్నారని ప్రశ్నించారు. కృష్ణా జలాలపై పార్టీ కార్యాలయంలో మాట్లాడటం కాదని.. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని కేసీఆర్?కు సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ జరిగితే బీఆర్ఎస్ చేసిన అన్యాయం బయటపడుతోందని ఆ పార్టీ బాయ్ కాట్ పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సభ ఎలా నడిచింది గుర్తు చేసుకోవాలని.. కాంగ్రెస్ సభ్యులను మొత్తం సెషనేకే సస్పెండ్ చేశారని అన్నారు. కాగా, స్పీకర్, ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## నవజాత శిశువు మృతి

ఆస్పత్రి ముందు కుటుంబీకుల ధర్నా

**ఖమ్మం,జనవరి2 (జై భీమ్ న్యూస్):**

డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంతో 5 రోజుల నవజాత శిశువు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.దీంతో బంధువులు కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. మేనేజ్ మెంట్ నిర్లక్ష్యంవల్లే తమ శిశువు చనిపోయిందని ఆరోపించారు. ఖమ్మంలోని ముస్తాఫానగర్ కు చెందిన బాలింత లావణ్య డిసెంబర్ 30నర మగశిశువుకు జన్మనిచ్చింది. శిశువు పాలు కక్కుతుండటంతో స్థానిక గాంధీచౌక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లింది. చికిత్స పొందుతున్న క్రమంలో శిశువు పరిస్థితి మరింత క్షీణించడంతో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాలని అక్కడి సిబ్బంది చెప్పారు. దీంతో హుటాహుటిన ఖమ్మ జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని మాతా శిశు కేంద్రానికి శిశును తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, వెంటిలేటర్ సౌకర్యం లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ శిశువు చనిపోయాడని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. దీంతో శిశువు మృతదేహంతో ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పె÷-లకైన తొమ్మిదేళ్ల తర్వాత పెట్టిన బిడ్డ నిర్లక్ష్యానికి బలి కావడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఆస్పత్రి మేనేజ్ మెంట్ నిర్లక్ష్యం వల్లే శిశువు చనిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పొగమంచుతో పది విమానాలు రద్దు

**హైదరాబాద్,జనవరి2 (జై భీమ్ న్యూస్):**

ప్రతికూల వాతావరణం వల్ల శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లాల్సిన 10 విమానాలు రద్దు అయ్యాయి. ముంబయి, బెంగళూరు, విశాఖ, కోయంబత్తూర్, కోల్‌కతా, కోచి, వారణాసి, ఇండోర్, పట్నా, గువాహటికి వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం.. తెలంగాణలో భారీగా పొగమంచు కమ్ముకుంది. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు హైవేలపై దట్టంగా అలముకోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పొగమంచుతో హైదరాబాద్- బెంగళూరు హైవేపై నాలుగు లారీలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. శంషాబాద్ నుంచి పాలమాకుల వరకు సుమారు 10 కి.మీ మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఔటర్ రింగ్ రోడ్డుపైనా పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బీసీ హాస్టళ్ల సమస్యలపై విస్తృత వినతి




**భద్రాద్రి కొత్తగూడెం, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని బీసీ వెలేూర్ జిల్లా అధికారిణి విజయలక్ష్మిను సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా జిల్లాలో ఉన్న మొత్తం 27 బీసీ హాస్టళ్లకు సంబంధించిన పలు కీలక సమస్యలను అధికారిణి ద ృష్టికి తీసుకువెళ్లారు. సంఘ ప్రతినిధులు వివరించిన అంశాలలోకొన్ని హాస్టళ్లలో భవనాల మరమ్మత్తుల లోపం, తాగునీటి సమస్య, శౌచాలయాలు%--%స్నానాల గదుల నిర్వహణలో నిర్లక్ష్యం, వంటగదుల సదుపాయాల కొరత, భోజన నాణ్యత మెరుగుదల అవసరం, విద్యార్థులకు అవసరమైన పడకలు, పుస్తకాలు, లైటింగ్ వంటి మౌలిక వసతుల లోపాలు ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. అలాగే, కొన్ని హాస్టళ్లలో సిబ్బంది కొరత వల్ల విద్యార్థుల రోజువారీ అవసరాలు సకాలంలో తీరడం లేదని కూడా వివరించారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన బీసీ వెలేూర్ జిల్లా అధికారిణి విజయలక్ష్మి సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తూ, అధికారికంగా నివేదికలు సేకరించి దశలవారీగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన చోట్ల ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు ప్రయత్నిస్తామని, విద్యార్థుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావులపల్లి తిరుపతయ్య, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ సోయం రాజ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పూస శ్రీను, తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ వింగ్ చైర్మన్ ప్రియాతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూబీసీ విద్యార్థుల భవిష్యత్తు ద ృష్ట్యా హాస్టళ్లలో కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారిణి ఇచ్చిన హామీల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని, అవసరమైతే మళ్లీ వినతులు అందజేస్తామని వారు తెలిపారు.

# సీఎం కప్-2025-26 క్రీడా పోటీలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ములుగు, 02 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్.ఎ.టి.జి) నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక గౌరవ ముఖ్యమంత్రి కప్ %--% 2025-26 (సీఎం కప్) క్రీడా పోటీలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ, ములుగు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. ఈ పోటీలలో భాగంగా ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు, పీడీలు (ఫిజికల్ డైరెక్టర్స్), పీఈటీలు, కోచులు, క్రీడా సంఘాల ప్రతినిధులు తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సూచించారు. క్రీడాకారులు తమ వివరాలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారిక వెబ్‌సైట్ https://satg.telangana.gov.in ద్వారా 2026 జనవరి 17వ తేదీలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాల వారీగా క్రీడాకారుల సమగ్ర సమాచారం సేకరించబడుతుందని, దీని వల్ల క్రీడల నిర్వహణ మరింత పారదర్శకంగా, సవ్యంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. అలాగే అర్హత కలిగిన క్రీడాకారులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, క్రీడా అకాడమీలు, కోచులు మరియు క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. అధికారులు మాట్లాడుతూసీఎం కప్ -2025 -26 పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. క్రీడలను కెరీర్‌గా మలుచుకోవాలనుకునే యువతకు ఈ పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### డీజీపీ శివధర్ రెడ్డి ముందు ముఖ్య నేత బర్సే దేవా.. లొంగుబాటు

**హైదరాబాద్,జనవరి2 (జై భీమ్ న్యూస్):**

మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది

# ఖమ్మంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలి - బి. నరసింహారావు

**హన్మకొండ, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

జనవరి 23, 24, 25 తేదీల్లో ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విద్యార్థి లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) ఆధ్వర్యంలో రాష్ట్ర 23వ మహాసభ ఆహ్వాన సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందరరేగా నరసింహారావు మాట్లాడుతూ, 79 ఏళ్ల స్వాతంత్ర్య పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద మరియు మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలకు అప్పగించి, విద్యను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివ ృద్ధి, విద్యార్థుల సంక్షేమం, విశ్వవిద్యాలయాల పరిరక్షణను విస్మరిస్తున్నాయని అన్నారు. విద్యారంగాన్ని కాషాయీకరించి, కుల%--%మత విభేదాలను రెచ్చగొట్టి మతోన్మాద ఫాసిజాన్ని పెంచే విధానాలను విద్యార్థులు ప్రతిఘటించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జి రెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పి.డి.ఎస్.యు., నాటి నుంచి నేటివరకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ పోరాటాల్లో అనేక మంది విద్యార్థులు లాఠీ దాడులు, తూటాలు, అక్రమ నిర్బంధాలు, జైలు జీవితాలను ఎదుర్కొన్నారని, జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య వంటి విప్లవ విద్యార్థి వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలను చర్చించి, గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకునే భాగంగా ఈ రాష్ట్ర




23వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మంలో జరగనున్న మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు బి. అజయ్, కే.యు. అధ్యక్షులు బి. బాలక్రిష?, ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు యాదగిరి, ప ృథ్వీరాజ్, సాధన, కోశాధికారి సంగీతతో పాటు అనిల్, రాజ్ కుమార్, శ్రీకాంత్, చారి, వంశీ, వినయ్, శ్రీజ, రచన, సౌమ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజాతో ప్రాణాలకు ముప్పు





### పర్యావరణ పరిరక్షణే నిజమైన సంక్రాంతి హసన్‌పర్తిలో విద్యార్థుల చైతన్య ఉద్యమం

**హసన్‌పర్తి, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఆనందంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ విషాదానికి దారితీయకుండా ప్రజల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలి అనే డిమాండ్‌తో విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ చేపట్టి, హసన్‌పర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులే స్వయంగా పోస్టర్లు అంటిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర? అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథులుగా హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సీఐ చేరాలు, ఎస్సైలు దేవేందర్, గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందరరేగా సీఐ చేరాలు మాట్లాడుతూసింథటిక్ నైలాన్ దారంతో తయారైన నిషేధిత చైనా మాంజాను అమ్మడం, కొనడం, వినియోగించడం చట్టరీత్యా నేరం అని స్పష్టం చేశారు. సంక్రాంతి వేళ గాలిపటాలకు చైనా మాంజా దారం కట్టడం వల్ల పక్షుల గొంతులు, రెక్కలు తెగిపోవడం, వాహనదారులు, పిల్లలు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "పండుగ ఆనందం కొద్ది నిమిషాలదే కానీ, ఒక ప్రాణం పోతే అది శాశ్వత నష్టం. ఆనందాన్ని విషాదంగా మార్చుకోవద్దు" అని ప్రజలకు హితవు పలికారు. చైనా మాంజాను అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి సమాచారం తెలిసిన వెంటనే 100 లేదా 112 నంబర్లకు తెలియజేసి పోలీసులకు సహకరించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర? మాట్లాడుతూతమ పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా పర్యావరణ మిత్ర యూనిట్ ద్వారా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈ సంక్రాంతికి పర్యావరణహిత రంగోలీలు, పేపర్ కైట్స్ ఫెస్టివల్ నిర్వహిస్తూ, ప్రాణాంతకమైన చైనా మాంజాను పూర్తిగా త్యజించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కరపత్రాలు, ర్యాలీలు, ప్రత్యక్ష సంభాషణల ద్వారా చిన్నారుల నుంచే పర్యావరణంపై ప్రేమ, వన్యప్రాణులు, పక్షులు, క్రిమికీటకాల పట్ల దయ కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రక ృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను నాటుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ప్రజలను ఆలోచింపజేసేలా సాగింది. విద్యార్థులే ముందుకు వచ్చి "చైనా మాంజాకు కాదు - పర్యావరణానికి అవును" అని నినదించడం స్థానికంగా విశేష స్పందనను రాబట్టింది. నిజమైన సంక్రాంతి అంటే ప్రాణాలను కాపాడటం, ప్రక ృతిని ప్రేమించడం అని చాటి చెప్పిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో మార్పుకు బీజం వేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి

**హైద్రాబాద్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిను హైదరాబాద్ సెక్రటేరియట్‌లో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా గ్రేటర్ వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివ ృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విస్త ృతంగా చర్చించి, ఆయా అంశాలను వివరించే వినతిపత్రాలను నాయకులు సమర్పించారు. రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా విస్తరిస్తున్న వరంగల్ భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని తక్షణమే కీలక విధాన నిర?యాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు.

**గ్రేటర్ వరంగల్ డివిజన్ల పెంపు..**

ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 66 డివిజన్లు, పెరుగుతున్న జనాభా, విస్తీర?ం మరియు నగర విస్తరణకు అనుగుణంగా సరిపోవడం లేదని నాయకులు వివరించారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలంటే డివిజన్ల సంఖ్యను పెంచడం అత్యవసరమని, దీని ద్వారా అభివ ృద్ధి పనులు వేగంగా, సమర్థవంతంగా అమలు చేయవచ్చని ముఖ్యమంత్రికి తెలిపారు. డివిజన్ల పెంపుతో స్థానిక



సమస్యల పరిష్కారం మరింత సులభమవుతుందని వారు పేర్కొన్నారు.

**కాజీపేట బస్ స్టేషన్ భూ కేటాయింపు**

కాజీపేట ప్రాంతంలో ప్రతిపాదిత బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని నాయకులు కోరారు. ఇప్పటికే రైల్వే అధికారులు భూసర్వే పూర్తి చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి, తదుపరి దశలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగవుతాయని వివరించారు.

**భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి..**

వరంగల్ నగరానికి ఆధ్యాత్మిక గుర్తుగా నిలిచిన శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం అభివ ృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రితో చర్చించారు. ఆలయ అభివ ృద్ధి, మాడ వీధుల నిర్మాణం, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే అంశాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందరరేగా భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్‌కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, గ్రేటర్ వరంగల్ నగర అభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. వరంగల్‌ను పారిశ్రామిక, విద్యా, వైద్య, ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివ ృద్ధి చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశం సానుకూల వాతావరణంలో ముగియడంతో, వరంగల్ ప్రజల్లో నగర భవిష్యత్ అభివ ృద్ధిపై ఆశలు మరింత పెరిగాయి.

# హనుమకొండలో టీజీ టెట్ జనవరి-2026 ఏర్పాట్లపై సమీక్ష

**19,699 మంది అభ్యర్థులు.. 7 కేంద్రాల్లో సీబీటి విధానంలో పరీక్షలు**

**హన్మకొండ, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో నిర్వహించనున్న టీజీ టెట్ జనవరి-2026 పరీక్షల ఏర్పాట్లపై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్ అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు సాగిన ఈ సమావేశంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెందిన రెండు బృందాలు, సెంటర్ లెవల్ అబ్జర్వర్స్‌గా నియమితులైన 10 మంది సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో టీజీ టెట్ జనవరి%--%2026 పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటి) విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి 11 వరకు, అలాగే జనవరి 12 మరియు 19 తేదీల్లో మొత్తం తొమ్మిది రోజుల పాటు జరుగుతాయని వెల్లడించారు. పరీక్షలు రోజుకు రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు కొనసాగనుంది. ఈ తొమ్మిది రోజుల పరీక్షలకు హనుమకొండ జిల్లాలోని 7 కేంద్రాల్లో 19,699 మంది అభ్యర్థులు (విద్యార్థులు, ఉపాధ్యాయులు) హాజరు కానున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులను పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగానే కేంద్రాల్లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. ఉదయం సెషన్‌కు ఉదయం 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌కు మధ్యాహ్నం 1.50 గంటల వరకు ప్రవేశం కల్పిస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురావద్దని ఎల్.వి. గిరిరాజు గౌడ్ హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉంటుందని తెలిపారు.



# పాత నేరస్థుల కదలికలపై కట్టుదిట్టమైన నిఘా పెట్టాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశం**



**వరంగల్, 2 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గతంలో చోరీలకు పాల్పడిన అంతర్‌రాష్ట్ర దొంగల కదలికలపై నిరంతర నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సీసీఎస్ (సిటీ క్రైమ్ స్టేషన్) పోలీసులకు ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సిటీ క్రైమ్ స్టేషన్, వరంగల్ ను కమిషనర్ తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా సీసీఎస్‌కు చేరుకున్న కమిషనర్‌కు అధికారులు పుష్పగుచ్ఛాలేతో స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించిన కమిషనర్, పాత నేరస్థుల ఫోటోలు, స్టేషన్ రికార్డులు పరిశీలించి, చోరీల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, చోరీల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూచోరీ కేసుల్లో జైలు నుంచి విడుదలైన నిందితుల తాజా సమాచారం సేకరించాలి, అలాగే ఇతర రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. నేరాల నివారణలో సమాచార సేకరణ, నిఘా, సమన్వయం కీలకమని తెలిపారు. ఈ తనిఖీల్లో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్, రామకృష? తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో కొత్త సంవత్సరం వేడుకలు



**వర్ధన్నపేట(జై భీమ్ న్యూస్)**

కొత్త సంవత్సరం సందర్భంగా వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో కేక్ కట్ చేసి సాదాసీదాగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి,డాక్టర్ భరత్,డాక్టర్ శివశంకర్,డాక్టర్ రాజకుమార్ పాల్గొన్నారు. డిసిహెచ్ సిబ్బందిలో యూడీసీ నవీద్, ఏవో గోవర్ధన్, ఉషారాణి, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరస్, హెడ్ నర్స్ మీరియ, వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ సునీత, వరంగల్ జిల్లా క్లాస్ ఫోర్త్ సంఘం ప్రెసిడెంట్ ఎం. సాంబయ్యతో పాటు స్టాఫ్ నర్స్ సుభద్ర, ఆరాధ్య, విజయ, అరుణ, సంధ్య, రెహానా, సునంద, ఎండి సలీం, శంకర్, విజయ, పారామెడికల్ మరియు శానిటేషన్ సిబ్బంది ం కొండేటి, మధు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ, "మనమంతా ఏకతాటిపై పనిచేస్తూ 2026లో మెరుగైన వైద్య సేవలు అందించి, వర్ధన్నపేట హాస్పిటల్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బావిలో పడి వ్యక్తి మృతి



**మడికొండ, 2 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరి గూడెం గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నార్లగిరి రమేష్ (వయస్సు సుమారు) అనే వ్యక్తి 31-12-2025 తేదీన అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం రోజున పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు అందించగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం కుమ్మరి గూడెం గ్రామ సమీపంలో ఉన్న వస్కుల మల్లేష్ వ్యవసాయ బావి వద్ద బట్టలు కనిపిస్తున్నాయని సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. బావిని పరిశీలించగా అందులో నార్లగిరి రమేష్ మృతదేహం కనిపించింది. అనంతరం శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహణ నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో, మృతుడు రాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్లినప్పుడు చీకటిలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు నిర్ధారణకు వచ్చారు. మృతుని కుమారుడి ఫిర్యాదు ఆధారంగా శవపంచనామా పూర్తి చేసి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంబాల గ్రామంలో ఇసుక-మట్టి అక్రమ తరలింపునకు చెక్

**గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరి - సమాచారం ఇస్తే 5,000 నజరానా**



**కమలాపూర్, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

అంబాల గ్రామంలో ఇసుక, మట్టి అక్రమ తరలింపును పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో అంబాల గ్రామపంచాయతీ కీలక తీర్మానం చేసింది. ఈ మేరకు గ్రామపంచాయతీ సభ్యులు సమావేశమై గ్రామ ప్రజలకు స్పష్టమైన మనవి చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఎవ్వరూ కూడా ఇసుక గానీ, మట్టి గానీ ట్రాక్టర్ల ద్వారా తరలించరాదని నిర?యించారు. గ్రామంలో ఎవరికైనా వ్యక్తిగత అవసరాల కోసం ఇసుక లేదా మట్టి అవసరం ఉన్నట్లయితే, తప్పనిసరిగా ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. గ్రామ అవసరాల కోసమే సహజ వనరుల వినియోగం జరగాలని, ఎలాంటి దుర్వినియోగానికి అవకాశం లేకుండా చూడాలన్నదే ఈ నిర?యానికి ప్రధాన ఉద్దేశమని సభ్యులు తెలిపారు. ముఖ్యంగా, గ్రామం నుంచి ఇసుక లేదా మట్టిని వేరే ఊరికి గానీ, ఇతర ప్రాంతాలకు గానీ తరలించడం పూర్తిగా నిషేధమని గ్రామపంచాయతీ స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇసుక-మట్టి తరలిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే సమయంలో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అక్రమ తరలింపును అడ్డుకునేందుకు గ్రామపంచాయతీ ఒక ప్రత్యేక నిర?యం తీసుకుంది. అక్రమంగా ఇసుక లేదా మట్టిని తరలిస్తున్న వారిని గ్రామ ప్రజలు ఎవరైనా గుర్తించి పట్టుకొని సమాచారం ఇస్తే, ఆ సమాచారాన్ని అందించిన వ్యక్తికి గ్రామపంచాయతీ తరఫున ?5,000 నజరానా అందజేస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు సహా ప్రతి గ్రామస్తుడు ఈ నిర?యానికి సహకరించి, గ్రామ సంపదను కాపాడేందుకు ముందుకు రావాలని గ్రామపంచాయతీ విజ్ఞప్తి చేసింది. ఈ తీర్మానం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు సహజ వనరులు అందుబాటులో ఉంటాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సర్పంచ్ కుమారస్వామి, ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు, అలాగే కారోబార్ సురేందర్ పాల్గొన్నారు.

# కేయూలో వీర్ బాల్ దివస్

**హన్మకొండ, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో వీర్ బాల్ దివస్ సందర్భంగా డీన్, స్టూడెంట్ అఫైర్స్ మరియు సోషాలజీ, సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీ (శనివారం) కేయూ సెనేట్ హాల్‌లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, సోషాలజీసోషల్ వర్క్ విభాగాధిపతి డా. స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కేయూ సెనేట్ హాల్‌కు హాజరుకావాలని సూచించారు. పోటీలు పూర్తైన అనంతరం నిర్వహించే సమావేశంలో ముఖ్య అతిథిగా కేయూ వీసీ ప్రో. కె. ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం హాజరవుతారని తెలిపారు. అలాగే సర్దార్ జగ్బీర్ సింగ్, ఖల్సా గ్రంథి, గురుద్వారా సాహెబ్ కీలకోపన్యాసం చేయనున్నారని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# ఐలోని మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కించారు.గత ఏడాది అక్టోబర్ నుండి జనవరి 01.01.2026 వరకు 82 రోజులకు గాను హుండీల్లో రూ.14,98,808 లు రాగా వివిధ ఆర్థిక సేవ టికెట్ల ద్వారా రూ.90,54,847లు మొత్తం రూ.1,05,53,655 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. హుండీల్లో లభ్యమైన వెండి, బంగారం యధావిధిగా హుండీలోనే వేసి సీల్ వేసినట్లు తెలిపారు.లెక్కింపుల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్,చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ గ్రామ సర్పంచ్ గడ్డం రఘు వంశీ, ఉప సర్పంచ్ బరిగెల భాస్కర్, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ వెంకట్ రెడ్డి, రమేష్, యస్మిన్, ఐనవోలు జి.పి.ఓ ఐనవోలు, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబాద్ దేవాలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు

# కాకతీయ విశ్వవిద్యాలయ పరిశోధకురాలు డా. సుమలత కలకోట్లకు డాక్టరేట్

**ఏఐ ఆధారిత మైక్రో గ్రిడ్ పవర్ సిస్టమ్‌లపై పరిశోధన పూర్తి**



**హన్మకొండ, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగానికి చెందిన పరిశోధకురాలుకు డాక్టరేట్ లభించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి అధికారికంగా ప్రకటించారు. డా. సుమలత కలకోట్ల "ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ కంట్రోల్ టెక్నిక్యూస్ ఫర్ గ్రిడ్ ఇంటిగ్రాటెడ్ ఫోటోవోలటైక్ అండ్ విండో బేస్డ్ మైక్రో గ్రిడ్ పవర్ సిస్టమ్ " అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఈ పరిశోధనను ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పర్యవేక్షణలో పూర్తి చేశారు. హనుమకొండకు చెందిన డా. సుమలత కలకోట్ల ప్రస్తుతంలో ఈఈఈ విభాగంలో సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె పరిశోధన విద్యుత్ రంగంలో, ముఖ్యంగా సౌర%--%గాలి విద్యుత్ ఆధారిత మైక్రో గ్రిడ్ వ్యవస్థలను కృత్రిమ మేధస్సుతో సమర్థవంతంగా నియంత్రించేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. సుమలత కలకోట్లను ఘనంగా అభినందించారు.

# జనవరి 5,6,7 తేదీలలో తేదీలో జరిగే పీ.డీ.ఎస్.యు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని ఈరోజు ఆర్ట్స్%ఃౡ% సైన్స్ కాలేజ్ గ్రౌండ్ నుండి మొదలైన బైక్ రాలిని పి.డి.ఎస్.యూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ర్యాలీ వరంగల్ పోచమ్మ మైదాన్ అండర్ రోడ్ మీదగా అదల సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ముగించారు.ఈ సందరరేగా పి.డి.ఎస్.యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్ పీ.డీ.ఎస్.యు ఐదు దశాబ్దాలపైగా దేశంలో శాస్త్రీయమైన,సమానమైన విద్య విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉన్నదనీ,బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు తీవ్రమైపోతున్నదని అదే విధంగా దేశ పౌరుల భవిష్యత్తు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేసే భాజపా విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులందరికీ సమానమైన,నాణ్యమైన విద్య అందించడం ద్వారానే సమాజం పురోగతి చెందుతుందని అందుకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు సంస్థ మరింత తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన ప్రాసంగికత ఉన్నదని తెలిపారు. జనవరి 05న ఏకశిలా పార్కు నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్లో బహిరంగ సభ ఈ బహిరంగ సభకు ప్రముఖ నిర్మాత డైరెక్టర్ సినీ నటుడు ఆర్ నారాయణ మూర్తి,పి.డి.ఎస్.యూ ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్,సాదినేని వెంకటేశ్వరరావు,ఎం.శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్య, పీ.డి.ఎస్.యు జాతీయ నాయకులు పి మహేష్, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు,పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల బాలరాజు, ఐ.ఎఫ్.టి.యు వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పి.డి.ఎస్.యూ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లు ప్రసంగిస్తారని తెలిపారు.,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో అబునుస్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థి ప్రతినిధుల సభలను నిర్వహిస్తున్నాం ఈ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు కాత్యాయని విద్మహే కాకతీయ యూనివర్సిటీ, గౌరవాధ్యక్షులు జీవన్ కుమార్ హెచ్ఆర్ఎఫ్, ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, ప్రారంభ ఉపన్యాసం ప్రొఫెసర్ వికాస్ వాజ్ పాయ్ మరియు ఇతర రాష్ట్రాల సౌ సౌహార్ద ప్రతినిధుల సందేశాలు ఉంటాయి అని తెలిపారు.ఈ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్,మర్రి మహేష్,పి.డి.ఎస్.యూ పూర్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి కోటేశ్వరరావు,పి.డి.ఎస్.యూ వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజ్, పి.డి.ఎస్.యూ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్,%బఎ%ఉమ్మడి వరంగల్ జిల్ల కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు అనిల్ కమిటీ సభ్యులు వంగేటి మోహన్ నాయకులు ప్రకాష్, రాజేష్, బన్నీ, మహేష్, అఖిల్ యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, కేటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..



## భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఉచితంగా భూములను అందించిన దాతలు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జరిగే జాతర సందరరేగా వచ్చే ఆశేష భక్తుల వాహనములు నిలుపుటకు పార్కింగ్ స్థలాలు దేవస్థానముకు అందుబాటులో లేకపోవడం వల్ల ఐనవోలు గ్రామానికి చెందిన నకరకంటి సదానందం గౌడ్ నకరకంటి మోహన్ గౌడ్, కోట నర్సయ్య గౌడ్లకు చెందిన సొంత స్థలాలు దాదాపు 10 ఎకరాలకు పైగా ఉన్న గుడి చుట్టూ స్థలాలను మంచి మనసుతో ముందుకు వచ్చి జాతర జరిగే రోజులు ఉచితంగా పార్కింగ్ కొరకు ఇచ్చుటకు ముందుకు వచ్చిన వారికి దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ దేవాలయ ధర్మకర్తల కూస చిరంజీవి రెడ్డి,గడ్డం రేణుక,బరిగేల ఆనందం, కీమా నాయక్, గుంటి కుమారస్వామి,బోయిని మహేందర్, బాలబోయిన రాజయ్య మండల నరసింహారెడ్డి,మధూరి రాజులతో పాటు ఐనవోలు మాజీ ఎంపీటీసీ,సర్పంచ్ కాంటెస్టెంట్ బొల్లేపల్లి మధుగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్ తదితరులు పాల్గొని దాతలను ప్రత్యేకంగా అభినందించారు.

# కమలాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**గ్యాస్ సిలిండర్ లోడ్ లారీ ఢీకొని యువకుడు మృతి**



**వరంగల్ జిల్లా, 2 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కమలాపూర్ బస్టాండ్ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మ ృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మ ృతుడు కున్నారు రాజు (30), తండ్రి శంకరయ్య, కులం: గౌడ్, వ ృత్తి: మేస్త్రి. ఆయన గట్ల కానిపర్తి గ్రామం, శాయంపేట మండలంకు చెందినవాడు. మ ృతుడికి వివాహం కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, రాజు బైక్పై హుజురాబాద్ నుంచి పరకాల వైపు ప్రయాణిస్తున్న సమయంలో కమలాపూర్ బస్టాండ్ వద్ద ఎదురుగా గ్యాస్ సిలిండర్ల లోడ్తో వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మ ృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేపట్టారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రమాదానికి కారణమైన లారీపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాద వార్తతో గట్ల కానిపర్తి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమవ్వగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు.

## విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం జయగిరి రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (కాజీపేట)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మమేకమై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను బోర్డుపై రాయించగా, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ, విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠ్య ప్రణాళికలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రతను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కట్టుదిట్టమైన బోధన విధానాలు అమలు చేయాలని, పాఠ్యాంశాలు విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యేలా బోధన సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎం.జె.పి.ఆర్.సి.ఓ రాజ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రఫుల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొల్లూరులో లంచం దందా బట్టబయలు

**ఏసీబీ ట్రాప్లో పీఎస్ఐ అరెస్ట్**
**రూ.30 వేల లంచం డిమాండ్**
**తీసుకుంటున్న సమయంలోనే పట్టివేత**

**సంగారెడ్డి జిల్లా / సైబరాబాద్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్కు చెందిన పీఎస్ఐ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల ట్రాప్లో చిక్కాడు. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, సంగారెడ్డి జిల్లా పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక కేసులో ఫిర్యాదుదారుడి పేరును తొలగించేందుకు పీఎస్ఐ ఎం. రమేష్ రూ.30,000 లంచం డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.5,000 ముందస్తుగా తీసుకున్నాడు. మిగిలిన మొత్తంలో నుంచి రూ.20,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ట్రాప్ అనంతరం లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, పీఎస్ఐ రమేష్పై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి పాత్ర ఉందా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు స్పందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అవినీతి నిర్మూలణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని మరోసారి గుర్తు చేశారు.

# చదువుక్రీడల సమన్వయంతోనే జీవితంలో నిజమైన విజయం

**విద్యార్థులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్ఫూర్తిదాయక సందేశం**

**వరంగల్, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



చదువుతో పాటు క్రీడలు, క్రీడలతో పాటు చదువు ఈ రెండూ సమతుల్యంగా సాగినప్పుడే జీవితంలో నిజమైన విజయం సాధ్యమని కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రేరణాత్మక ప్రసంగం హాజరైన యువతను ఆలోచింపజేసేలా, ఉత్తేజపరిచేలా సాగింది.తన జీవిత అనుభవాలను ఉదాహరణగా వివరిస్తూ ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, “నేను క్రీడల ద్వారానే సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్గా నియమితుడయ్యాను. క్రీడలు నేర్పిన క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నన్ను చివరికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ స్థాయికి తీసుకెళ్లాయి. క్రీడలు లేకపోయి ఉంటే నా ప్రయాణం ఇంత బలంగా ఉండేది కాదు” అని తెలిపారు.క్రీడలు శారీరక ధృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక బలాన్ని, నాయకత్వ లక్షణాలను, సమయపాలనను, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. అదే సమయంలో చదువు మనకు ఆలోచనా శక్తిని, విజ్ఞానాన్ని, భవిష్యత్తును నిర్మించే పునాదిని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ రెండింటి సమన్వయమే విద్యార్థులను సంపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు.ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండటం, తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించి ప్రేమతో మెలగటం ప్రతి విద్యార్థి యొక్క మొదటి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. అలాగే సమాజం పట్ల బాధ్యత భావం పెంపొందించుకొని, తాము నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ హితానికి వినియోగించాల్సిన అవసరం ఉందని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే కేవలం మార్కులే కాకుండా క్రమశిక్షణ, నిరంతర సాధన, మంచి విలువలు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. “జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని క్రీడలు ఇస్తే, సరైన దిశను చూపేది చదువే. ఈ రెండింటిని సమానంగా తీసుకెళ్లినప్పుడే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతుంది” అని అన్నారు.ప్రసంగం ముగింపులో విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని, కష్టపడి సాధన చేస్తూ, విలువలతో కూడిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. చదువుక్రీడల సమన్వయమే బలమైన భవిష్యత్తుకు మార్గమని పునరుద్ఘాటించారు.

# పైడిపల్లి ఉర్సు ఉత్సవాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదర్ సమర్పణ**



**వరంగల్, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పైడిపల్లి ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం డా. సత్య శారద, వరంగల్ జిల్లా కలెక్టర్, ఉత్సవాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ హజ్రత్ నూరొద్దీన్ బాబా దర్గాను దర్శించుకొని, దర్గా విశిష్టత, ఉర్సు ఉత్సవాల ప్రాధాన్యత గురించి మత పెద్దలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంప్రదాయ ప్రకారం చాదర్ సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ ఖిలా, వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఈ సందరరేగా అధికారులు పేర్కొన్నారు.

# వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్లో కొత్త సంవత్సరం వేడుకలు

**సాదాసీదాగా కేక్ కట్.. 2026లో మెరుగైన వైద్య సేవల లక్ష్యం**



**వర్ధన్నపేట, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కొత్త సంవత్సరం సందరరేగా వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్లో సాదాసీదాగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది, పారామెడికల్ మరియు శానిటేషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వామితో పాటు డాక్టర్ భరత్, డాక్టర్ శివశంకర్, డాక్టర్ రాజకుమార్ పాల్గొన్నారు. డీసీహెచ్ సిబ్బందిలో యూడీసీ నవీద్, ఏవో గోవర్ధన్, ఉషారాణి, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరస్, హెడ్ నర్స్ మీరియ, వరంగల్ జిల్లా టీఎన్జీవో ఎస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ సునీత, వరంగల్ జిల్లా క్లాస్ ఫోర్త్ సంఘం ప్రెసిడెంట్ ఎం. సాంబయ్యతో పాటు స్టాఫ్ నర్సులు సుభద్ర, ఆరాధ్య, విజయ, అరుణ, సంధ్య, రెహనా, సునంద, ఎండి సలీం, శంకర్, విజయ, పారామెడికల్ మరియు శానిటేషన్ సిబ్బంది కొండేటి, మధు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ ౹ “మనమంతా ఏకతాటిపై పనిచేస్తూ 2026లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించి వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్కు మంచి పేరు తీసుకురావాలి” అని ఆశాభావం వ్యక్తం చేశారు. వేడుకలు సౌహార్ద వాతావరణంలో ముగిశాయి.

# సాయిజెన్ శేఖర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాచారం డివిజన్ పాస్టర్లు



**నాచారం, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

నూతన సంవత్సరం పురస్కరించుకొని నాచారం డివిజన్‌కు చెందిన పాస్టర్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకును కట్ చేసి ఆనందంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పాస్టర్లందరూ కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ నాచారం డివిజన్‌లోని క్రైస్తవులను ఏకం చేసి, కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం క ృషి చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, శాంతి భావన మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్సన్, పాస్టర్ లాజరస్, పాస్టర్ ఏలియా, పాస్టర్ స్వామి, పాస్టర్ అభిషేక్, పాస్టర్ ప్రవీణ్, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ ఇమ్మానియేల్, పాస్టర్ పాల్, పాస్టర్ జోసెఫ్, ప్రశాంత్, సుధీర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులు ప్రారంభం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**మేడారం, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు అభివ ృద్ధిలో భాగంగా సారలమ్మ వనదేవత ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివ ృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులతో పాటు, మోడల్ క్యూలైన్స్ నిర్మాణం, గద్దెల చుట్టూ ఏర్పాటు చేయనున్న గ్రిల్స్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ం సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులు ప్రారంభించడం జరిగిందని, పి.టి. భీమ్‌పై సారలమ్మ వనదేవత వంశవ ృక్షం, కోయ బొమ్మల లిపి, చిత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పనులు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత పెంచేలా ఉండే విధంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆలయ పూజారులు, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సెర్ప్ వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్, డి.ఆర్ డి.ఓ ప్రతినిధి చేతుల మీదుగా ఘనంగా కార్యక్రమం






**హన్మకొండ, జనవరి 2, 2026(జై భీమ్ న్యూస్) :**

వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను గౌరవ జిల్లా కలెక్టర్, డి.ఆర్ డి.ఓ ప్రతినిధి (డి.ఆర్ డి.ఓ) చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, ఉద్యోగుల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనలో ఇటువంటి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరేలా ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. డి.ఆర్ డి.ఓ ప్రతినిధి మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సంఘటిత ప్రయత్నాలు ఎంతో అవసరమని, విద్య, ఉపాధి, సామాజిక అవగాహన దిశగా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు. సెర్ప్ వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, 2026 క్యాలెండర్ ద్వారా సంఘ కార్యకలాపాలు, సామాజిక సందేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ క్యాలెండర్ ఉద్యోగులు మరియు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

## బొమ్మకల్ వద్ద పైప్‌లైన్ లీకేజీ..19 గంటలు తాగునీటి సరఫరా నిలిపివేత

హైదరాబాద్‌లో పలు డివిజన్ల పరిధిలో నీటి అంతరాయం



**హైద్రాబాద్, 2 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో భాగంగా, బొమ్మకల్ పంపింగ్ స్టేషన్ సమీపంలోని శ్రీనివాస్ నగర్ బ్రిడ్జి వద్ద ఉన్న 3000 మీమీ వ్యాసం గల ఎంఎస్ పంపింగ్ మెయిన్ పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీని నివారించేందుకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టాల్సి రావడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిపోనుందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ మెట్రోపోలీటన్ వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు (హెచ్ఎంఎడబ్ల్యూఎస్ఎస్‌బీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ మరమ్మత్తు పనులు జనవరి 2 (శుక్రవారం) మధ్యాహ్నం 1 గంటల నుంచి జనవరి 3 (శనివారం) ఉదయం 6 గంటల వరకు మొత్తం 19 గంటల పాటు కొనసాగుతాయి. ఈ సమయంలో కింద పేర్కొన్న డివిజన్ల పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. నగరంలోని ఎస్.ఆర్.నగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, సోమాజిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్, హఫీజ్‌పేట్, చింతల్, జీడిమెట్ల, అల్వాల్, యాప్రాల్, చర్లపల్లి, కొండాపూర్, మాధాపూర్‌లో భాగాలు, కొంపల్లి, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్తో పాటు పలు ఇతర ప్రాంతాలు ఈ అంతరాయానికి గురికానున్నాయి. అలాగే ట్రాన్స్‌మిషన్ డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్ కాంటోన్మెంట్, హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్, గన్‌రాక్, ఏఐఐఎంఎస్%--%బిబినగర్ ప్రాంతాలు కూడా ప్రభావితమవుతాయి. ఆర్‌డబ్ల్యూఎస్ ఆఫ్‌టేక్స్ పరిధిలోని ఆలేరు, ఘనపూర్ ప్రాంతాల్లోనూ నీటి సరఫరా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా అవసరమైన మేరకు నీటిని నిల్వ చేసుకుని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని వాటర్ బోర్డు అధికారులు విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని వారు తెలిపారు.

## హుజురాబాద్‌కు సీఎం భరోసా.. అన్ని విధాల అండగా ఉంటాం!

రేవంత్ రెడ్డికి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వొడితల ప్రణవ్




**హుజురాబాద్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికు, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వొడితల ప్రణవ్‌ను ఆప్యాయంగా పలకరించి, హుజురాబాద్ నియోజకవర్గంలోని రాజకీయ, అభివ ృద్ధి పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివ ృద్ధికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఈ భేటీ హుజురాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హైద్రాబాద్, 2 జనవరి 2026 (జై భీమ్ న్యూస్) :**



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శు క్రవారం గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే నాగరాజు విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గానికి మరింత ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాల కోసం తగిన నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రభుత్వంప్రజాప్రతినిధుల సమన్వయం కీలకమని ఆయన పేర్కొన్నారు.

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి2(జై భీమ్ న్యూస్):**

జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్గి÷ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.



# ఆ బాధ నాకు జీవితాంతం ఉంటుంది: ఆమని

అలనాటి స్టార్ హీరోయిన్ ఆమని పేరు చెప్పగానే 90ల నాటి హిట్ సినిమాలు వెంటనే గుర్తుకొస్తాయి. 1992లో విడుదలైన 'జంబలకిడిపంబ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమని, తొలి చిత్రంతోనే సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆ తర్వాత 'మిస్టర్ పెళ్లాం', 'శుభలగ్నం', 'మావిచిగురు', 'శుభ సంకల్పం' వంటి విభిన్నమైన కథలతో వచ్చిన సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా 'మిస్టర్ పెళ్లాం' సినిమాలో ఆమె పోషించిన పాత్రకు గానూ ప్రతిష్ఠాత్మక నంది అవార్డు దక్కడం ఆమె కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. అప్పట్లో స్టార్ హీరోలందరి సరసన నటించిన ఆమని, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా, టీవీ సీరియల్స్‌లో కూడా నటిస్తూ తన నటనతో మెప్పిస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమని తన మనసులోని ఓ తీరని కోరికను బయటపెట్టారు. ఆమె మాట్లాడుతూ... "'శుభలగ్నం', 'మిస్టర్ పెళ్లాం'లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేయగలిగినందుకు గర్వంగా ఉంది. కానీ నా కెరీర్‌లో ఒక బాధ మాత్రం ఎప్పటికీ మిగిలిపోయింది. అదే మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించలేకపోవడం" అని భావోద్వేగంగా చెప్పారు. చిన్నప్పటి నుంచే చిరంజీవి తనకు ఎంతో ఇష్టమైన హీరో అని, ఆయన పక్కన హీరోయిన్‌గా నటించాలన్న కల ఎన్నో ఏళ్లుగా తనలో ఉందని వెల్లడించారు. ఆమని చెప్పిన వివరాల ప్రకారం... 'శుభలగ్నం' తర్వాత చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'రిక్షావోడు' సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం వచ్చిందట. డేట్స్ కూడా ఖరారయ్యాయని, షూటింగ్‌కు కొన్ని రోజుల ముందు చిరంజీవితో మాట్లాడిన సందరరే కూడా ఉందని తెలిపారు. అయితే ఆ సమయంలో ఆ చిత్రానికి దర్శకుడు కోదండరామిరెడ్డి స్థానంలో కోడి రామక ృష? రావడంతో, తన స్థానంలో నగ్మాను తీసుకున్నారని పత్రికల్లో వార్తలు వచ్చాయని చెప్పారు. ఆ విషయం తనను తీవ్ర నిరాశకు గురిచేసిందని, చిరంజీవితో సినిమా చేయలేకపోవడం జీవితాంతం బాధగా మిగిలిపోతుందని ఆమని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభాస్ పెళ్లయిన 12 గంటల తర్వాత నా పెళ్లి: నవీన్ పొలిశెట్టి



టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పొలిశెట్టి మరోసారి తన టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యాడు. ఆయన హీరోగా, మీనాక్షి చౌదరి కథానాయికగా కల్యాణ్ శంకర్ తెరకెక్కించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం ఈ సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఈ సందరరేగా నిర్వహించిన ప్రచార వేడుకలో నవీన్ తన పెళ్లి నుంచి కెరీర్ స్ట్రగుల్స్ వరకు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండే నవీన్ పెళ్లి అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన అదిరిపోయే పంచ్ ఇచ్చాడు. "ప్రభాస్ అన్నయ్య పెళ్లి చేసుకున్న మరుసటి రోజే.. కరెక్ట్‌గా 12 గంటల తర్వాత నేను కూడా వివాహం చేసుకుంటా" అంటూ నవ్వులు పూయించాడు. వరుస హిట్లతో దూసుకుపోతున్న నవీన్.. ఈ చిత్రంలో తనను తాను కొత్తగా ఆవిష్కరించుకున్నట్లు తెలిపారు. "ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దగ్గర నుంచి 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వరకు నేను చేసిన ప్రతి పాత్ర భిన్నమైనదే. ఇప్పుడు ఈ సినిమాలో గోదావరి జిల్లాల వెటకారం కలగలిసిన కొత్త తరహా పాత్రలో కనిపిస్తా. ఇది చూస్తున్నప్పుడు నా పాత సినిమాలు ఏవీ మీకు గుర్తుకు రావు" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతికి పెద్ద సినిమాల పోటీపై స్పందిస్తూ.. "మెగాస్టార్ చిరంజీవి మాలాంటి ఎందరో మధ్యతరగతి కుర్రాళ్లకు స్ఫూర్తి. ఆయన బాటలోనే మేము ఇక్కడి వరకు వచ్చాం. గురువుగారి సినిమాతో పాటు మా సినిమా రావడం ఒత్తిడిని కాదు, ఉత్సాహాన్ని ఇస్తుంది" అని చెప్పాడు. ముంబైలో పెళ్లిళ్లకు హోస్ట్‌గా పనిచేసిన గతాన్ని గుర్తు చేసుకుంటూ.. కష్టపడి పైకి వచ్చిన ప్రయాణమే తనను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నవీన్ పొలిశెట్టి భావోద్వేగానికి లోనయ్యాడు.





# కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న అలియా భట్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో టాప్‌లో కొనసాగుతున్న అలియా... తాజాగా తన పని తీరులో కీలక మార్పులు చేసుకుంటోంది. ఇప్పటివరకు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయడమే అలవాటుగా ఉన్న ఆమె, ఇకపై ఆ పద్ధతికి గుడ్‌బై చెప్పాలని నిర?యించుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది అలియా 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' వంటి భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తల్లిగా తన బాధ్యతలకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై అలియా స్పష్టమైన నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా, మాత ృత్వం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఓపెన్‌గా మాట్లాడింది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత నా ప్రొఫెషనల్ లైఫ్ పూర్తిగా మారిపోయింది. బిడ్డను చూసుకోవాల్సిన బాధ్యత కారణంగా నా పనిలో సహజంగానే వేగం తగ్గింది. అయినా నేను చాలా సంత ృప్తిగా, సంతోషంగా ఉన్నాను" అని అలియా చెప్పింది. ఇంతకుముందు లాగా ఒకేసారి రెండు మూడు సినిమాలకు సైన్ చేయడం ఇక సాధ్యం కాదని స్పష్టం చేసింది. "ఇప్పుడు ఒకే సినిమా చేస్తున్నాను. కానీ ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. క్వాలిటీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాను" అని అలియా వెల్లడించింది. తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం పెద్ద సవాలేనని కూడా అలియా అంగీకరించింది. ప్రస్తుతం తాను నటిస్తున్న 'ఆల్ఫా' సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నట్లు చెప్పింది. "బిడ్డ పుట్టిన తర్వాత ఇలాంటి యాక్షన్ సీన్స్ చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. నా శరీరం ఎంత శక్తివంతంగా ఉందో నాకు నేనే తెలుసుకున్నాను. నా శరీరంపై గౌరవం మరింత పెరిగింది" అని చెప్పుకొచ్చింది. మొత్తానికి అలియా భట్ ఇప్పుడు కెరీర్, కుటుంబం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళుతోంది. తల్లిగా మారిన తర్వాత కూడా తనలోని నటిని మరింత బలంగా తీర్చిదిద్దుకుంటూ, సినిమాల్లో కొత్త ఛాలెంజ్‌లకు సిద్ధమవుతున్న అలియా నిర?యం అభిమానుల్లో ప్రశంసలు అందుకుంటోంది.